సాక్షి

శనివారం : 30/06/2012







# సందడిగా 'తాల్ - ఓపెన్ డే'


ఆహూతులతో తాల్ ప్రతినిధులు

లండన్: పెద్ద సంఖ్యలో హాజరైన తెలుగువారు.. అబ్బురపరిచిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు.. సంస్థ భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పనలు.. వెరసి లండన్ తెలుగు సంఘం (తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ - తాల్)ఆధ్వర్యంలో జూన్ 23న నిర్వహించిన ఓపెన్ డే కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈస్థాం లోని ట్రినిటీ సెంటర్ వేదికగా నిర్వహించిన ఈ వేడుకల్లో టీసీసీ (తెలుగు సాంస్కృతిక సంఘం-టీసీసీ) అధ్యాపకురాలు డాక్టర్ జ్యోత్స్న మాట్లాడుతూ తాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు సాంస్కృతిక సంఘంలో తమ పిల్లలను చేర్పించాలని ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు దంపతులను కోరారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఈస్థాం కౌన్సిలర్ పాల్ మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు అందించిన ఫలాలను మనం భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు.

అనంతరం తాల్ వైస్ చైర్మన్ మహేష్ కె చదలవాడ మాట్లాడుతూ తాల్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను, వాటి ఆవశ్యకతను వివరించారు. సంస్థ చైర్మన్ శ్రీధర్ వనం మాట్లాడుతూ టీసీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు తెలుగువారంతా సహకారాన్ని అందించాలని కోరారు. ఈ వేడుకల్లో భాగంగా అధ్యాపకులు డాక్టర్ జ్యోత్స్న, శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన వయోలిన్ వాదన, కర్ణాటక సంగీత విభావరి, భరత నాట్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.


వయోలిన్ వాయిస్తున్న చిన్నారులు

తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణలో భాగంగా లండన్ నగరంలో తాల్ రెండు సాంస్కృతిక కేంద్రాలు నిర్వహిస్తోంది. ఇక్కడ తెలుగు భాష నేర్పడంతోపాటు వయోలిన్, భరతనాట్యం, కర్ణాటక సంగీతం వంటి కళల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. అలాగే, ఈ కేంద్రం నిర్వహించే ఇతర కార్యక్రమాలను తెలియజెప్పేందుకు ఏటా ఓపెన్ డే నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది నిర్వహించిన ఓపెన్ డే కూడా తెలుగు వారి హాజరుతో సందడిగా జరిగింది.

688 Share

Like 0

ఉద్యోగ అవకాశాలు

Digital Marketing:
To Advertise in the site
Contact No:+91 9603462716
digitalmarketing@sakshi.com
Internet Tariff Card
Print Rate Card

e-paper
click to download

Download సాక్షి Toolbar

%%CACHEBUSTER%%

Back to Listing Page

Home | News | Business | Sports | Cinema | Blogs | Gallery
About Us

Entire Contents © 2008 Sakshi
Contact Us